# అడల్ట్స్ ఓన్లీ కథ



# మన్మధ మాసం

''ఏయ్..ఏమిటా బెట్టు..నా మూడ్‌ని చూస్తూ మూడంకె వేయడం భావ్యమా...ఇరవై వర్ష రుతువులను దాటేన నీ అందం, వర్షంలో తడిసిన తడి అందాలను మించి నా శరీరోద్వేగాలను తడిపేస్తుంది. నీ అనాచ్ఛాదిత దేహం చుట్టూ ఎన్ని భావోద్వేగాల విద్యుత్ తరంగాలో... ఎక్కడ స్పృశించినా...శరీరోద్వేగాల షాక్ నా మనసులో ప్రకంపనాలను సృష్టిస్తూనే వుంది. ఇప్పుడే పుట్టినట్టు వున్న నీ ఇరవయ్యేళ్ళ ప్రాయం...అభ్యంగనమై నా ముందు అభిసారికా శిల్పమై, నా శృంగార పవళింపునకు తల్పమై..నువ్వు జాగు చేస్తే నా గుండె జారిపోతుంది. నువ్వు వేగిర పడకపోతే నా శరీరం తుళ్ళి పడుతుంది. నువ్వు నన్ను చుట్టేయకపోతే నాలోని కోరిక వెచ్చబడి, వెచ్చబడి ఉష్ణమండలమే అవుతుంది.''

★ ★ ★

బాత్రూమ్ డోర్ క్లోజ్ చేసి, చీర విప్పి స్టాండ్ మీద వేసి పెటీకోట్ ముడి విప్పబోతుండగా బాత్రూంలో వున్న ఫోన్ రింగయింది. కార్డ్‌లెస్స్ అందుకునే ప్రయత్నంలో ఆమె పెటీకోట్ ముడి మీద వున్న చేయి విడిపడింది. పెటీకోట్ కుప్పలా కూలబడింది.

ఆమె చేతిలోని కార్డ్‌లేస్ ఆమెలోని టాప్‌లేస్ బ్యూటీని చూసి క్షణకాలం కలవరానికి గురైనట్టు సైలెంటయింది.

మందిర కిందికి వంగి కుప్పలా పడిన పెటీకోట్‌ని తీసి స్టాండ్ మీద వేస్తూ, కార్డ్‌లెస్‌ని చెవికి ఆన్చుకొని ''హలో'' అంది. ఆమె గొంతులో 'హనీ' వున్నట్టు హస్కీగా వుంది.

''ఏయ్ మందిరా..నేను ప్రహసిత్‌ని''

''మీ..రా..''

''ఏం..ఈ టైంలో ఏ షారూఖ్ ఖాన్‌నో, హృతిక్‌నో ఎక్స్‌పెక్ట్ చేసావా?''


''చంపేస్తాను. నా బాత్రూంలో టాప్‌లేస్ పొజిషన్‌లో వున్న నాతో మాట్లాడ్డానికి టైటానిక్ హీరోకే దమ్ములుండవ్ తెలుసా..''

''ఏయ్..అంటే నువ్విప్పుడు..''

''కట్..కట్..ఆడియో కట్..సెన్సార్ కట్''

''అసలే ఆషాడం మడికట్టులో చచ్చిపోతున్నాను. అయినా ఆడియో కట్‌లేంటి? డూ వన్ థింగ్..వెబ్ కెమెరాలోకి వచ్చెయ్..''

''ఆషాడం వెళ్ళాక నీతో పబ్‌కి రమ్మన్నా వస్తాను.



ముచ్చర్ల రజనీశకుంతల

బట్ నాట్ నౌ'' మందిర గొంతులో చిన్న రిక్వెస్ట్.

''మందిరా.. దిసీజ్ సిక్స్‌టీన్ మచ్..''

''అదేంటి టూ మచ్ కదా?''

''టూ యింటూ ఎయిట్.. సెక్స్‌టీన్ మచ్.. మనం 'సెక్స్‌టీన్' ఏజ్‌లో వున్నాం... ఆ విషయం మరిచిపోతే ఎలా?''

మందిర టబ్‌లోకి కాలు పెట్టింది. నీళ్ళలోకి దిగిన ఆమె పాదం.. మోకాళ్ళవరకూ నీళ్ళతో తడిసి మెరుస్తోంది. తన శరీరాన్ని టబ్‌లో ముంచి తల మాత్రం పైకి పెట్టింది.

''టబ్‌లో నిద్రపోతున్నావా?'' అడిగాడు ప్రహసిత్ అటు వైపు నుంచి.

''నీతో మాట్లాడుతున్నాను'' నీళ్ళలో ఆమె అనాచ్ఛాదిత దేహం వేన వేల అందాలను ప్రోది చేసుకున్నట్టు వుంది.

''సారీ మందిరా.. ఆషాఢం మూఢాన్ని పక్కన పెట్టి నా మూడ్‌ని గుండెలో పెట్టుకొని వస్తున్నాను. సారీ.. ఐకాంట్ బేర్... ఇక ఆగే పేషెన్స్ నాకు లేదు..''

''రియల్లీ''

''అయామ్ సీరియస్‌లీ..'' వళ్లు మండి తెలుగింగ్లీష్‌లో అన్నాడు.

''ఓ.కె. అయామ్ సిన్సియర్లీ.. యువర్స్ లవ్వింగ్లీ..'' అంది మందిర.

''డైలాగ్ పార్ట్ కాదు. యాక్షన్ పార్ట్.. నేను వచ్చేస్తున్నాను..''

మందిర కుడికాలిని పైకి లేపి, కుడిచేత్తో సబ్బు రాస్తూ, ఎడమ చేత్తో కార్డ్‌లేస్ పట్టుకొని, ఎడమ చెవి దగ్గర ఆన్చుకుంది.

''ఏయ్ మందిరా.. మాట్లాడవేంటి... నాకు ఒళ్ళు మండుతోంది తెలుసా..''

''నాకు ఆల్రెడీ మండి.. ఆవిర్లు టబ్‌లోకి వెళ్ళి గోరు వెచ్చని నీళ్లు మరిగిపోతున్నాయి. ఆ విషయం తెలుసుకో..''

''అంటే నీ వుద్దేశం ఏమిటి?''

''రానా.. రానా.. వచ్చేయనా.. అనే ఛాదస్తపు మొగుడ్ని మిమ్మల్నే చూసాను. అనడమే తప్ప, ఆఘమేఘాల మీద వచ్చేదుందా? లేదా?''

''మందిరా...''

''టబ్‌లో నాతో స్నానం చేస్తూ కూడా ఆశ్చర్యపడవచ్చు.. తెలివైన మొగుడు, తన భార్య తెలివితేటలను వెంటనే స్మెల్ చేసి, స్టయిల్‌గా వచ్చేయాలి..''

''థాంక్యూ మందిరా.. థాంక్యూ''

''మోస్ట్ వెల్‌కమ్'' అంటూ కార్డ్‌లేస్ పెట్టేసి, ఒక్క క్షణం షాకయింది. బాత్రూం తలుపు తెరుచుకుంది. ఎదురుగా ప్రహసిత్.

''మీరా.. అదేంటి?''

''నేను తెలివైన మొగుడ్ని కదా.. ఆ విషయం ప్రూవ్ చేసుకుందామని.. అర్థరాత్రి పదకొండు గంటలకు గోడ దూకి వచ్చా.. పదకొండూ పదిహేనుకు నీ మంచం కింద నక్కా.. పదకొండున్నరకు నువ్వు బాత్రూంలో దూరడం చూశాం. పదకొండూ నలభై అయిదుకు ఫోన్ కాల్ కొట్టా.. దట్సాల్..''

ప్రహసిత్ వంక ఇష్టంగా చూసింది. అంతకంటే యిష్టంగా రెండు చేతులూ చాచింది.

టబ్‌లో వాళ్ళిద్దరూ.

★ ★ ★

''ఈ ఆషాడాన్ని ఎవడు కనిపెట్టాడోకానీ, వాళ్ళను హనీమూన్‌కు ఎడారి ప్రాంతంలోకి పంపి, మిట్టమధ్యాహ్నం శోభనం ఏర్పాటు చేయాలి. అయినా దీనికంతటికీ మూల సూత్రధారి మీ ముసలి ముతక బామ్మ... మన రెండు కుటుంబాలకు పెద్ద దిక్కు అని విలువిస్తే మనల్ని ఇలా ఆషాఢం పేరుతో విడదీసింది'' ప్రహసిత్ కచ్చిగా అన్నాడు.

వాళ్ళ పెళ్ళయిన వెంటనే ఆషాఢం అర్జంట్ పనున్నట్టు వచ్చేసింది. ఆషాఢంలో మొగుడూ పెళ్ళాలు కలవకూడదని రెండు కుటుంబాల తరుపున బామ్మ డిక్లేర్ చేసింది. అప్పట్నుంచీ ప్రహసిత్, మందిరల మీద నిఘా మొదలైంది. స్పై కెమెరాతో బామ్మ ఎవ్వరెడీ.

★ ★ ★

బాత్రూంలోని కార్డ్‌లేస్ మోగింది.

''ఫోన్ ఎత్తకు.. మీ బామ్మే అయి వుంటుంది. సిఐడికి ఎక్కువ. సిబిఐకి తక్కువ..'' ప్రహసిత్ అన్నాడు.

''ఏయ్.. ఏం చేస్తున్నావ్..'' అంటూనే కార్డ్‌లేస్ అందుకుని, ''ఫోన్ లిఫ్ట్ చేయకపోతే బామ్మ సరాసరి మన బెడ్‌రూమ్‌కే వస్తుంది'' అంటూ ఓ.కె. బటన్ ప్రెస్ చేసి.

''చెప్పవే బామ్మా.. నేను నిద్రపోతున్నాను...'' అంది నిద్ర నటించే పనిలో భాగంగా ఆవలింపును యాక్ట్ చేస్తూ మందిర.

''టబ్‌లో స్నానం చేసింది చాలు. త్వరగా లేచి నీ మొగుడ్ని బయటకు పంపు. లేదంటే నేను పటాలంతో వచ్చేస్తాను. ఆ తర్వాత జరిగేదే వేరు'' బామ్మ వార్నింగ్ యిష్యూ చేసింది.

ప్రహసిత్ లేచి, మందిరను టబ్‌లో నుంచి లాగి గట్టిగా వాటేసుకుని, ఆమె వీపుమీద వున్న నీటి బిందువులను నాలికతో తుడుస్తూ....

''ఆ ముసల్దేనా.. వస్తానని వార్నింగిచ్చిందా? చెప్పినంత చేస్తుంది. మా నాన్న శోభనానికి కూడా అలానే చేసింది. అందుకే నేను ఆలస్యంగా పుట్టాను. బై.. వుంటానే..'' అని డోర్ వరకూ వెళ్ళి, మళ్ళీ మందిర దగ్గరకి వచ్చి ''ఇంకొక్కసారి గట్టిగా వాటేసుకుంటానే.. ఏమనుకోకే ప్లీజ్'' అంటూ గట్టిగా వాటేసుకుని ''అమ్మో.. హీటర్‌లా వుందే నీ బాడీ'' అని దూరంగా జరిగాడు.

''ఇలా అయితే కష్టమే... బామ్మ వచ్చేలోగా టెంప్టయి, కమిటైపోదామా?''

''ఇప్పుడు కాదు..'' చెప్పింది హుషారుగా మందిర.


★ ★ ★

నెక్స్‌టడే ప్రహసిత్ రూమ్‌లో కలుసుకుందామనుకున్నారు. అక్కడికీ బామ్మ ప్రత్యక్షమైంది. మరుసటిరోజు ఓ హోటల్‌లో ప్లాన్ చేసుకున్నారు. రిసెప్షన్ నుంచి రూమ్‌కు ఫోన్ చేసి పిలిపించింది.

మూడు రోజులు... దాదాపు పదమూడుసార్లు ట్రయ్ చేసి, విసుగెత్తి పోయారు.

★ ★ ★

''విరహం తర్వాత జరిగే కలయిక ఎంతో బావుంటుంది. అయినా ఈ ఆషాఢాలు మనుషుల్నే తప్ప, మనసుల్ని వేరు చేయలేవు. మనసూ, మనిషీ కలిసిన ఈ కలయికకన్నా ఏ ఆషాఢమూ గొప్పది కాదు. ఇలా ఒకరికొకరు కలుసుకోవడానికి ఆషాఢంలో మీ పాట్లు అప్పుడప్పుడు గుర్తు చేసుకుంటూ, జీవితంలో మధురోహలను మననం చేసుకోవడానికే ఈ చిన్న ఆషాఢం ఎపిసోడ్‌ని డైలీ సీరియల్‌గా సాగదీసాను.




అయినా మొగుడూ-పెళ్ళాలకు ఆషాఢాలు అడ్డు కావు. ఆషాఢమాసం లేనే లేదు. మీలోని అపార్థాలను ఆషాఢంతో పాటే వదిలేయండి. ఇకనుంచి ప్రతీ మాసం, మీకు మన్మథమాసమే కావాలి. గో ఎ హెడ్. సమయ, స్థల, సందర్భ నిబంధనలేవీ లేకుండా మీ దాంపత్య జీవితం ఎంజాయ్ చేయండి..'' అంది బోసి నోటితో బామ్మ.

ఆ రోజునుంచి వాళ్ళు జీవితంలో ప్రతీ క్షణం మన్మథమాస క్షణమే. ఎన్నో మన్మథ మాసాలు చూపిచూసారు. ☆